## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:38 | ఆదివారం ఆగస్ట్ 31 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# కుప్పం చేరుకున్న కృష్ణమ్మ

## పరమసముద్రం వద్ద బాబు జలహారతి

## నీటి చేరికతలో సీమ వాసుల్లో ఆనందం

సొంత నియోజకవర్గం చిత్తూరు జిల్లా కుప్పం పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కుప్పం మండలం పరమసముద్రం చెరువు వద్ద హంద్రీనీవా జలాలకు సీఎం జలహారతి ఇచ్చారు. పంచెకట్టుకుని సంప్రదాయ పద్ధతిలో కృష్ణమ్మకు జలహారతి కార్యక్రమంలో పాల్గొన్నారు సీఎం చంద్రబాబు.. వేద మంత్రోచ్ఛారణల మధ్య కృష్ణమ్మకు పసుపు, కుంకమ సమర్పంచి జలహారతి ఇచ్చారు.. ఈ జలహారతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, కుప్పం స్థానిక టీడీపీ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.. తమ నియోజకవర్గానికి కృష్ణా జలాలు రావడంపై సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. జై చంద్రబాబు... జైజై చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కుప్పం ప్రజలు..కుప్పంలో స్త్రీ శక్తి బస్సులో ప్రయాణించారు ముఖ్యమంత్రి చంద్రబాబు .. మహిళలు, రైతులతో కలిసి బస్సులో ప్రయాణించారు.. కుప్పం బ్రాంచ్ కెనాల్ వరకు మహిళలు, రైతులతో సంభాషిస్తూ బస్సులో ప్రయాణం చేశారు. స్త్రీ శక్తి పేరుతో అందిస్తున్న ఉచిత బస్సు సదుపాయం ఎలా ఉందని మహిళలను అడిగి తెలుసుకున్నారు.. తాము ఎక్కడికి వెళ్లినా ఇబ్బంది లేకుండా... ఫ్రీ బస్సులో వెళ్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు మహిళలు.. చక్కటి సదుపాయాన్ని కల్పించారని.. తమకు డబ్బులు ఆదా అవుతున్నాయని సీఎంతో చెప్పారు.. హంద్రీ – నీవా ద్వారా కృష్ణా నీళ్లు తొలిసారి కుప్పానికి వచ్చాయి.. కాల్వల్లో నీళ్లు చూశారా..? చెరువులు నిండాయా అంటూ చంద్రబాబు ఆరా తీశారు.. తొలిసారి కుప్పానికి కృష్ణమ్మ వచ్చిందని... చాలా సంతోషంగా ఉందని రైతులు, మహిళలు సీఎం చంద్రబాబు తెలియజేశారు.. మొత్తంగా సీమ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరింది. కరువు సీమ కాదు.. ఇక నుంచి ధాన్య రాశులను పండించే రతనాల సీమ అని చెప్పుకునే సమయం ఆసన్నమైంది.



కృష్ణా జలాలు కుప్పం చేరటమే అందుకు కారణం. శ్రీశైలం నుంచి కృష్ణమ్మ వందల కిలోమీటర్లు ప్రయాణించి కుప్పం చేరుకోవడంతో రాయలసీమలో ఆనందోత్సాహం నెలకొంది.

పేజి 2లో ▶

## ముగిసిన మోదీ జపాన్ పర్యటన..

## చైనాకు పయనం



భారత ప్రధాని నరేంద్ర మోదీ జపాన్‌లో తన రెండు రోజుల పర్యటనను ముగించుకున్నారు. ఇక్కడినుంచి ఆయన చైనా కు బయలుదేరారు. రేపు తియాజింగ్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో ఆయన పాల్గొననున్నారు.

భారత ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా తన జపాన్ పర్యటనలో అద్భుతమైన ఫలితాలు సాధించానని మోదీ ఎక్స్ ద్వారా పేర్కొన్నారు. ఈ పర్యటనను తాను ఎప్పటికీ మరచిపోలేనన్నారు. జపాన్ ప్రధాని ఇషిబాతో సహా అక్కడి ప్రజలు తనపై ఎంతో ఆప్యాయత చూపించారన్నారు. ఈసందర్భంగా మోదీ వారికి కృతజ్ఞతలు కూడా తెలిపారు. మోదీ పర్యటన నేపథ్యంలో భారత్–జపాన్‌ల మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. దాదాపు 13 ఒప్పందాలు ఖరారయినట్లు తెలుస్తోంది. భారత్‌లో వచ్చే దశాబ్దకాలంలో రూ.6 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ సుముఖత వ్యక్తంచేసింది. సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ, టెలికాం, ఫార్మాస్యూటికల్స్‌తో సహా కీలకమైన ఖనిజాలు, కొత్త, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు వంటి వ్యూహాత్మక రంగాల్లో సహకారం పెంచుకునేందుకు ఇరుదేశాలు అంగీకరించాయి.

పేజి 2లో ▶

## సెప్టెంబరు 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు:

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం: తిరుపతిలో సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.ఈ మేరకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఈ వివరాలు వెల్లడించారు.

పేజి 2లో ▶

## పోలీసు కస్టడీలో లేడీ డాన్ నిడిగుంట అరుణ

● లేడీ డాన్ నిడిగుంట అరుణను పోలీసులు మూడో రోజు కస్టడీలోకి తీసుకున్నారు. నెల్లూరు జిల్లా కారాగారం నుంచి కోవూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.



2 లో

## సురవరం సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయ్యారు.

“మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యంగెస్ట్ ఎంపీ. సురవరం సుధాకర్‌రెడ్డి గుర్తింపు, ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత.



ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారు” అని సీఎం వ్యాఖ్యానించారు.

సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆసియా కప్ టీ20కి టీమిండియా మేనేజర్‌గా ప్రశాంత్..

## అభినందించిన డిప్యూటీ సీఎం పవన్



2లో..

## ములుగు ఎస్పీ ఎదుట లొంగిపోయిన ఏడుగురు మావోయిస్టులు



2లో ▶

## ఉద్ధృతంగా ప్రవహిస్తున్న గోదావరి.. బాసర ఆలయం వరకు వరద నీరు



2లో ▶

నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా వరద పెరగడంతో గోదావరి నుంచి సరస్వతి ఆలయం వరకు ప్రధాన రహదారి జలమయమైంది.

## ఆసియా కప్ టీ20కి టీమిండియా మేనేజర్‌గా ప్రశాంత్..

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం: దుబాయ్, అబుదాబిలో సెప్టెంబరు 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్ టీ20 క్రికెట్ పోటీలకు టీమిండియా మేనేజర్‌గా నియమితులైన పీవీఆర్ ప్రశాంత్‌ను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. భీమవరం జనసేన ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కుమారుడైన ప్రశాంత్.. విశాఖ పర్యటనలో ఉన్న పవన్‌ను కలిశారు. తెలుగు వ్యక్తికి ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం పట్ల డిప్యూటీ సీఎం ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ప్రశాంత్ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) ఉపాధ్యక్షుడిగా పని చేసిన ప్రశాంత్.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అల్లుడు. గతంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి క్రికెట్‌కు ప్రాతినిధ్యం వహించారు.

## తిరుపతి టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై ప్రత్యేక దర్యాప్తు జరపాలి:



అమరావతి: వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుపతి నగరపాలక సంస్థలో జరిగిన టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై ప్రత్యేక దర్యాప్తు జరిపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి కోరారు. వైకాపా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, సీనియర్ ఐఏఎస్ అధికారిణి పాత్రల్ని వెలికితీయాలంటూ సీఎంకు లేఖ రాశారు. జగన్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక టీడీఆర్ బాండ్ల కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. తిరుపతిలో జరిగిన కుంభకోణానికి ఓ సీనియర్ అధికారిణే కారణమని భూమన కరుణాకర్ రెడ్డి ఇటీవల ఆరోపించిన విషయాన్ని ప్రస్తావించారు. వ్యక్తిగతంగా తాను ఏ తప్పూ చేయలేదని భూమన సెల్ఫ్ సర్టిఫికేట్ ఇచ్చుకోవటాన్ని తప్పుబట్టారు. గత వైకాపా ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా వ్యవహరించిన వ్యక్తి చేసిన ఆరోపణల్ని పరిగణనలోకి తీసుకొని దర్యాప్తు చేయించాలని రాంగోపాల్‌రెడ్డి కోరారు.

## సింహాచలం, అన్నవరంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తాం: కందుల దుర్గేశ్




విశాఖపట్నం: వైకాపా ప్రభుత్వ హయాంలో పర్యాటక రంగం పడకేసిందని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని, దానికి పారిశ్రామిక హోదా కూడా ఇచ్చామన్నారు. విజయవాడలో పీపీపీ విధానంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. విశాఖ నగరంలోని అప్పుఘర్‌లో అభివృద్ధి చేసిన హరిత హోటల్స్‌ని ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి ఆయన ప్రారంభించారు.

"విశాఖపట్నంలో పెద్ద హోటల్స్ వస్తున్నాయి. ఇక్కడి పర్యాటక ప్రాంతాలను అప్‌గ్రేడ్ చేస్తాం. ఇప్పటికే విశాఖలో డబుల్ డెక్కర్ బస్ సేవలు మొదలు పెట్టాం. కడపలో గండికోటని అభివృద్ధి చేస్తాం. సింహాచలం, అన్నవరంలో టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తాం. వైకాపా హయాంలో రుషికొండలో హరిత రిసార్టులు కూలగొట్టి రూ.400 కోట్లతో ప్యాలెస్‌లు కట్టారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు" అని దుర్గేశ్ విమర్శించారు. విశాఖ సముద్రంలో ఫ్లోటింగ్ బ్రిడ్జి నిర్మాణం ఓ అనాలోచిత నిర్ణయమని ఎంపీ శ్రీభరత్ అన్నారు. వైకాపా హయాంలో పెద్దఎత్తున ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. విశాఖలో 'యాత్రి నివాస్' ద్వారా పర్యాటకులకు మేలు జరుగుతుందన్నారు. రూ.13.5 కోట్లతో హరిత హోటల్‌ను అభివృద్ధి చేస్తామని చెప్పారు.

## ములుగు ఎస్పీ ఎదుట లొంగిపోయిన ఏడుగురు మావోయిస్టులు

మొదటిపేజీ తరువాయి

ములుగు క్రైం: ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సమక్షంలో శనివారం నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏడుగురు సభ్యులు లొంగిపోయారు. జిల్లా పోలీసులు, సీఆర్పీఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం సంయుక్తంగా "పోరు కన్నా ఊరు మిన్న - మన ఊరికి తిరిగి రండి" పేరిట అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి వివరిస్తున్నారు. వీటి గురించి తెలుసుకున్న నిషేధిత మావోయిస్టు పార్టీలో వివిధ హోదాలలో పనిచేస్తోన్న నలుగురు మహిళలు సహా ఏడుగురు సభ్యులు నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో ఎస్పీ ఎదుట లొంగిపోయారు. వీరిలో ఏరియా కమిటీ సభ్యుడు తాటి ఉంగి, ముగ్గురు పార్టీ సభ్యులు కొడ్మె సుక్కు, పోడి భీమ్, కుంజం వరలక్ష్మి, పద్మం మరో ఇద్దరు ఉన్నారు.

# కుప్పం చేరుకున్న కృష్ణమ్మ

మొదటిపేజీ తరువాయి

కృష్ణా జలాలు కుప్పం చేరిన వేళ జలహారతి ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు శుక్రవారం కుప్పం చేరుకున్నారు. సీమకు పూర్తిస్థాయిలో కృష్ణా జలాలు అనే కలను చంద్రబాబు నిజం చేశారని కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. సీమలో ప్రాజెక్టులు మొదలుపెట్టింది ఎన్టీఆర్ అయితే వాటిని ముందుకు తీసుకువెళ్లింది చంద్రబాబు నాయుడు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అతి తక్కువ వర్ష పాతం ఉండే సీమ జిల్లాల్లో నీళ్లతోనే సీమ ప్రజల స్థితిగతులు మారుతాయని హంద్రీ నీవాకు ఉమ్మడి రాష్ట్రంలో 1999 జులై 9 చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం భారీ ఎత్తున సాగునీటి ప్రాజెక్టులపై నిధుల ఖర్చు చేయడం వల్ల ఇవాళ హంద్రీనీవా నీళ్ల చిత్తూరు జిల్లాలో చివరి ఆయకట్టు-భూములకు చేరాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే లక్ష్యంతో హంద్రీనీవా ప్రాజెక్టుపై 2014-19 మధ్య రూ.4,183 కోట్లు- ఖర్చు పెట్టారు చంద్రబాబు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రికార్డు స్థాయిలో కేవలం 100 రోజుల్లో మెయిన్ కెనాల్ విస్తరణ, లైనింగ్ పనులు పూర్తి చేసి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారు. హంద్రీనీవా కాల్వ విస్తరణ పనులతో సీమకు జలకళ వచ్చింది. ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తంగా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందుతోంది. విస్తరించిన కాల్వల ద్వారా పరుగులు పెడుతున్న కృష్ణమ్మ 19 నియోజకవర్గాలను తాకింది. 10 రిజర్వాయర్‌లను నింపుతోంది. కర్నూలు జిల్లాలో కృష్ణగిరి, పత్తికొండ, అనంతపురం జిల్లాలో జీడిపల్లి, పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు నిండాయి. సత్యసాయి జిల్లాలో మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి... అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసాపురం, అడవిపల్లి రిజర్వాయర్లు నిండుతున్నాయి. అలాగే గాజుల దిన్నెకు నీరు చేరింది. హంద్రీనీవా ఆయకట్టు-లో చిట్ట చివరి జిల్లా చిత్తూరు. చిత్తూరు జిల్లాలో 16 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నా... కేవలం 6 లక్షల ఎకరాలకే సాగునీరు అందుతోంది. మిగిలిన 10 లక్షల ఎకరాలకు సాగునీరిస్తే...రైతన్నకు నీటి కొరతే ఉండదు. హంద్రీనీవా రెండో దశ పనులు పూర్తి చేసి జిల్లాలోని 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు ప్రభుత్వం ఇవ్వనుంది. పీలేరు, పుంగనూరు, చంద్రగిరి, పూతలపట్టు-, చిత్తూరు, జీడీ నెల్లూరు నియోజకవర్గాల ప్రజలకు దీంతో ప్రయోజనం కలుగుతుంది. జులై 17న కర్నూలు జిల్లా మల్యాల ఎత్తిపోతల నుంచి నీటిని విడుదల చేశారు. నాటి నుంచి హంద్రీనీవా కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మ 738 కి.మీ ప్రయాణించి కుప్పానికి చేరింది. పరమ సముద్రంలో సీఎం చంద్రబాబు కృష్ణా జలాలకు హారతి ఇవ్వడంతో కల నెరవేరింది.ప్రభుత్వ చిత్తశుద్ధి సంకల్పంతో 40 టీ-ఎంసీల నీటిని ఒక్క హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా రాయల సీమ జిల్లాలు వినియోగించుకోనున్నాయి. చెరువులు అన్ని నింపే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించింది. దీంతో సీమలో భూగర్భ జలాలు పెరగనున్నాయి. ఉద్యాన పంటల ఉత్పత్తులు పెంచేందుకు సాగునీటి సౌకర్యం ఎంతో దోహదం చేయనుంది.

## పోలీసు కస్టడీలో లేడీ డాన్ నిడిగుంట అరుణ

మొదటిపేజీ తరువాయి

కోవూరు: లేడీ డాన్ నిడిగుంట అరుణను పోలీసులు మూడో రోజు కస్టడీలోకి తీసుకున్నారు. నెల్లూరు జిల్లా కారాగారం నుంచి కోవూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జీవితఖైదు శిక్షపడిన శ్రీకాంత్ పెరోల్ వ్యవహారంపై ఆమెను ప్రశ్నిస్తున్నారు. శ్రీకాంత్, అరుణ కలిసి చేసిన నేరాలు, ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికపై పలు ప్రశ్నలు సంధిస్తున్నారు. బిల్డర్ ఇచ్చిన ఫిర్యాదుపై నమోదైన కేసులో ప్రస్తుతం అరుణ ఒంగోలు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

అడిషనల్ ఎస్పీ సౌజన్య, ఒంగోలు టౌన్ డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి, సీఐ నాగేశ్వరమ్మ, ఎస్సై రంగనాథ్ గౌడ్ ఆమెను విచారిస్తున్నారు. శుక్రవారం 40 ప్రశ్నలు వేశారు. ఈ రోజు చివరిరోజు కావడంతో అదనంగా మరికొన్ని ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబడుతున్నారు. రౌడీ షీటర్ శ్రీకాంత్ పెరోల్ వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు దారి తీసిన సంగతి తెలిసిందే. నెల్లూరు జిల్లా కారాగారంలో ఉంచితే భద్రత పరమైన సమస్య తలెత్తే అవకాశముందని భావించిన పోలీసులు.. అతడిని విశాఖ కేంద్ర కారాగారానికి తరలించారు.

## సెప్టెంబరు 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు:

మొదటిపేజీ తరువాయి



దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు చెప్పారు.

ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని, ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. సదస్సుకు హాజరయ్యే ఎమ్మెల్యేలకు శ్రీవారి దర్శనం కల్పించించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సెప్టెంబరు 18 నుంచి శాసనసభ సమావేశాలు జరగుతాయని, ఈమేరకు ఎమ్మెల్యేలకు సమాచారం పంపించినట్టు పేర్కొన్నారు.

## ఉద్ధృతంగా ప్రవహిస్తున్న గోదావరి.. బాసర ఆలయం వరకు వరద నీరు

మొదటిపేజీ తరువాయి

వరదనీరు వ్యాసమహర్షి ఆలయానికి, ఆలయ ఆవరణలోని తితిదే గృహాల వరకు చేరుకుంది. ఆలయం వద్ద దుకాణాలు, ప్రైవేటు లాడ్జ్‌లు, సత్రాలన్నీ నీట మునిగాయి. గంగాదేవి, సూర్యేశ్వర శివాలయం, అక్షర కాలనీ, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్‌లు జలమయమయ్యాయి. అక్షర కాలనీలో చిక్కుకున్నవారిని ట్రాక్టర్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక నాగభూషణ్ విద్యాలయంలో 30 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు చిక్కుకున్నారు. వరద చుట్టుముట్టడంతో భవనం పై అంతస్తుకు వెళ్లి తలదాచుకున్నారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు వెళ్లి మరో 8 మంది కూడా వరదనీటిలో చిక్కుకున్నారు.

## ముగిసిన మోదీ జపాన్ పర్యటన.. చైనాకు పయనం

మొదటిపేజీ తరువాయి




మోదీ పర్యటనకు ముందు.. చైనా ఎంబసీ ఆసక్తికర పోస్ట్ చంద్రయాన్-5 ప్రాజెక్టులో భాగస్వామ్యానికి సంబంధించిన ఒప్పందంపై సంతకాలు కూడా జరిగాయి. ఇక, శనివారం మోదీ జపాన్ గవర్నర్లతో కలిసి ముచ్చటించారు. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతానికి వారి పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అనంతరం ఆయన జపాన్ ప్రధానితో కలిసి సెండాయ్‌కు బుల్లెట్ రైలులో ప్రయాణించారు. మియాగిలోని సెమీకండక్టర్ ప్లాంట్‌ను సందర్శించారు. ఇదిలాఉండగా.. మోదీ జపాన్ నుంచి చైనాకు బయలుదేరారు. ఆగస్టు 31, సెప్టెంబరు 1 తేదీలలో అక్కడ జరిగే ఎస్‌సీవో సదస్సుల్లో ఆయన పాల్గొననున్నారు. ఈక్రమంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశం కానున్నారు. వారితో భేటీ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని మోదీ ఓ ప్రకటనలో తెలిపారు.

## ప్రజల కోసం ప్రాణాలు అర్పిస్తా

- నిత్యం ముళ్ల ప్రయాణం నాది
- ఎన్నో సమ్మెట దెబ్బలు తిన్న రాజకీయం
- హత్య బెదరింపు వ్యవహారంపై శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యలు

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేని చంపేస్తే డబ్బే డబ్బు అంటూ రౌడీ షీటర్ల సంభాషణకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.. దీనిపై సోషల్ మీడియా వేదికగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. ప్రజల కోసం ప్రాణాలు అర్పించే ఉక్కు సంకల్పం నాది.. నా రాజకీయ జీవితం పూల పాన్పు కాదు.. నిత్యం ముళ్ల మీద ప్రయాణం.. ఎన్నో సమ్మెట దెబ్బలు ఓర్చుకున్న ఈ గుండె తాటాకు చప్పుళ్ళకు బెదరదు.. ప్రజా సేవలో వెనక్కు తగ్గదు.. అంటూ వ్యాఖ్య చేశారు.. ఇక, ఈ వ్యవహారంపై మీడియాతో మాట్లాడిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.. ప్రశాంతమైన నెల్లూరులో కొంతమంది రౌడీ షీటర్లు అరాచకాలు చేస్తున్నారు అని దుయ్యబట్టారు.. జులై 1న రౌడీ షీటర్లు కూర్చుని నన్ను చంపాలని మాట్లాడుకున్నారు.. మూడు రోజుల ముందు పోలీసులకు వస్తే..ఎందుకు నాకు సమాచారం ఇవ్వలేదు..? అని నిలదీశారు.. అసలు, నన్ను చంపితే డబ్బు ఎవరు ఇస్తారనేది పోలీసుల విచారణలో తెలియాలన్నారు.. రాజ్యాధికారం కోసం సొంత ఇంట్లో కుటుంబ సభ్యులను చంపే సంప్రదాయం మా ఇంట్లో లేదని వ్యాఖ్యానించారు. రౌడీ షీటర్లు నా తమ్ముడు గిరిధర్ రెడ్డి అనుచరులు అని ఓ మీడియా రాసిందని మండిపడ్డారు.. విద్యార్థి దశలోనే ఎన్నో పోరాటాలు చేశాను. రౌడీలకు, గుండాలకు భయపడనన్న ఆయన.. వైఎస్ జగన్ ని ధిక్కరించి వీధుల్లోకి వచ్చి పోరాటం చేశాను.. 16 నెలలు అధికారాన్ని వదులుకుని టీ-డీపీలో చేరాను. వైస్సార్సీపీకి సవాల్ విసిరుతున్నా.. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా.. వెనకడుగు వేసిదేలన్నారు.. అసలు, నన్ను చంపితే కోట్లు- రూపాయల డబ్బులు ఇస్తామని ఎవరు చెప్పారో పోలీసులు తేల్చాలని డిమాండ్ చేశారు. ఇలాంటి బెదిరింపులకు భయపడను.. నన్ను హత్య చేస్తామని మాట్లాడిన గుండాలకు మా ఇంట్లో చిన్న పిల్లలు కూడా భయపడరు.. నా చివరి శ్వాస, ఓపిక, ఊపిరి ఉన్నంత వరకు ప్రజా జీవితంలోనే ఉంటాను అని ప్రకటించారు కోటంరెడ్డి..

వైసీపీతో నాకు తీవ్రంగా విబేధాలు ఉన్నాయి.. వాళ్ల సోషల్ మీడియా నా మీద విషం చిమ్ముతుందని ఆగ్రహం



# ఇండ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేసి ఇవ్వాలి

- నిర్మాణం చేస్తున్న ఇండ్లకు వెంటవెంటనే డబ్బులు బ్యాంక్ ఖాతాలో వేయాలి
- కొండమడుగులో నిర్మాణమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు కేటాయించాలి
- రుద్రవెల్లి మూసి బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.30)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల వ్యాప్తంగా ఇళ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని,అదేవిధంగా నిర్మాణం చేస్తున్న ఇండ్లకు సంబంధించిన డబ్బులను వెంట వెంటనే బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం రోజున మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం తహశీల్దార్ ఆఫీస్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ కొండమడుగులో నిర్మాణమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు కేటాయించాలని,అదేవిధంగా గ్రామసభ చేసిన తీర్మానం ప్రకారం సర్వేనెం.120 లోని ఏడు ఎకరాల ప్రభుత్వ భూమిని ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు.ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రుద్రవెల్లి మూసీ బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేసి ప్రయాణికులకు అంతరాయం లేకుండా చూడాలని అన్నారు.రాయరావుపేట ఇండస్ట్రియల్ పార్కులో స్థానికులకు ఉపాధి కల్పించాలని అన్నారు.అదేవిధంగా సర్వేనెం.178 లో గల ప్రభుత్వ భూమిని పేదలకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు.బీబీనగర్ లో జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న సర్వేనెం.20 లోని ఎకరం1.20 గుంటల భూమిలో బస్టాండ్ నిర్మాణం చేయాలని డిమాండ్



చేశారు.ఏయిమ్స్ హాస్పిటల్ లో ఉద్యోగ నియమాకాల్లో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని,హాస్పిటల్ లో అన్ని రకాల వైద్యం అందుబాటులోకి తేవాలని,అదేవిధంగా వర్షాలు పడితే సర్వీస్ రోడ్డుపై నీళ్లు నిలవడంతో ప్రయాణికులకు,రోగులకు తీవ్ర అంతరాయంగా మారుతున్నందున శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని అన్నారు.బీబీనగర్ లో అన్ని డిపోల బస్సులను ఆపాలని కోరారు.ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడం మూలంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని,తక్షణమే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు మూసీ,పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టాలని అన్నారు.ఇటీవల కురిసిన వర్షాలతో పాడైపోయిన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.మూసీ నది నుండి పంట పొలాలకు వచ్చే కాలువల వద్ద సీవరేజేస్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీబీనగర్ లో ఇంటి ఆస్తి పన్నులను చెల్లించిన వారి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు.బీబీనగర్ రైల్వే స్టేషన్ లో అన్ని రైళ్లను ఆపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్,మండల నాయకులు ఎరుకలి బిక్షపతి,బాలబోయిన జంగయ్య,రేసు రామచంద్రారెడ్డి,మేకల బాబు,బండారు శ్రీరాములు,పంజాల జంగయ్య,లోకదాస్ పవన్,శివగల్ల పాండు,ఎర్రనోళ్ల లక్ష్మయ్య,బండారు భగత్,సుధ,అరుణ,జ్యోతి,రాధిక,శివకుమారి,లావణ్య,జంగమ్మ,మంగమ్మ ,ప్రేమలత,మధు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు ను విజయవంతం చేయండి.

- ఐద్వ జిల్లా ప్రధాన కార్యదర్శి
- రాష్ట్ర కమిటీ సభ్యురాలు వెల్గొండ పద్మ

**జన సముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం (ఆగస్టు 30)**
ఐద్వ మహిళా సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ మొదటి వారం నుండి జగిత్యాల జిల్లా కేంద్రం లోను మరియు జిల్లా లోని అన్ని మండలాల్లో న్యాయ విజ్ఞాన సదస్సు లు నిర్వంచనున్నాము. ఎందుకంటె ప్రజలకు న్యాయ చట్టాల పై అవగాహనా లేకపోవడం వల్ల అన్యాయ మైన నేరారోపలకు గిరి అవుతూ మానసింకంగా ఆర్థికంగా ఎన్నో సామాన్య మధ్యతరగతి.

కుటుంబాలు నష్టపోతున్నాయి. మన భారత దేశం లో ఎన్నో రక్షణ చట్టాలు ఉన్నప్పటికీ వాటిని సరిగా అమలు చేయక పోగా భారత పౌర హక్కులను కాలరస్తున్నారు. అధికార దుర్వినియోగం చేస్తూ మానవ హక్కుల ఉల్లంగన జరుగుతుంది. ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఇచ్చిన ప్రకారం నేరం చేయని ప్రజలు 90 శాతం జైళ్లలో మగ్గుతున్నారు. సామాన్యులకు అన్యాయం జరుగుతుంది. అంటూ మండిపడింది. అందుకని ప్రతి ఒక్క సామాన్యుడు తన హక్కులు అనుభవించాలి అంటే న్యాయ చట్టాల పై అవగాహనా కలిగి ఉండాలి. అప్పుడే తమకు న్యాయం జరుగుతుంది. అన్యాయం జరిగితే న్యాయం కోసం పోరాడగలరు. ముఖ్యంగా మహిళలకు ఎన్నో రక్షణ న్యాయ



చట్టాలు ఉన్న వాటిని సరిగా చేయని ప్రభుత్వ అధికారులు, ఉన్నత అధికారులు చేయని నేరాలను జైళ్లలో శిక్ష అనుభవిస్తున్నారు. అన్యాయం జరిగిన చోట న్యాయం కోసం గర్జించటానికి మహిళా నాయకులు వారి గొంతు ను విప్పాలి అని,ఐద్వ ప్రతి సామాన్య ప్రజలకు అండగా ఉంటుందని

ఈ సందర్భంగా తెలిజేస్తున్నాము.

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాము ఈ సదస్సు కు సీనియర్ న్యాయ వాదులు, మహిళా న్యాయ వాదులు, అధికారులు, డాక్టర్స్, ఉపాధయులు ఈ కార్యక్రమానికి ముఖ్య మైన పాత్ర వహిస్తారు అని తెలిజేస్తున్నాము. Bబాధితులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము

# టవర్ సర్కిల్ వద్ద అన్నదాన కార్యక్రమంలో వెలిచాల రాజేందర్ రావు..

- గణనాథుల వద్ద ప్రత్యేక పూజలు..

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ ఆగస్టు30**
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని కరీంనగర్ టవర్ సర్కిల్ గణనాథుడి వద్ద శనివారం తిలక్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజేందర్ రావు భక్తులు, మహిళలకు దగ్గరుండి భోజనం వడ్డించారు ఈ సందర్భంగా భక్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు సవరన్ స్ట్రీట్ లోని గణనాథుడి వద్ద రాజేందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిసాన్ నగర్, అంబేద్కర్ నగర్లో పలు వినాయక విగ్రహాల వద్ద రాజేందర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్



రావు మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కృప వల్ల కరీంనగర్ ప్రజలు సుఖ సంతోషాలతో విలసిల్లాలని, ఇబ్బందులు రాకుండా చూడాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలంతా ఆనందంగా జీవించాలని వినాయకుని కోరుకున్నట్లు తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల తస్మాత్ జాగ్రత్త..!!

- మహబూబాబాద్ టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి..

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 30**
మహబూబాబాద్ పట్టణ పరిధిలో సైబర్ నేరగాళ్ల పట్ల తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని మహబూబాబాద్ టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం మహబూబాబాద్ పట్టణం కంకర బోర్డు ప్రాంతంలోని జిల్లాపరిషత్ హైస్కూల్ లో జరిగిన సైబర్ నేరాల పై ఏర్పాటు చేసిన సైబర్ నేలపై అవగాహన కార్యక్రమంలో టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో వ్యాపారవేత్తలు,ఉద్యోగస్తులు,విద్యావంతులు సైబర్ నేరగాళ్ల చేతిలో పడి లక్షల రూపాయలు నష్టపోవద్దని, ఒకవేళ ఏదైనా సైబర్ నేరం జరిగితే గోల్డెన్ అవర్ సమయంలోనే పిర్యాదు చెయ్యాలన్నారు.మనీ ట్రాన్జక్షన్ సమయంలో, ఇతర ఆన్లైన్ గేమ్స్, వాట్సాప్ వీడియో కాల్స్, ఆన్లైన్ అరెస్ట్ లు, ఓ ,టీ, పీ లు తదితర మార్గాల ద్వారా సైబర్ నేరగాళ్లు లక్షల రూపాయల్లో మోసం చేస్తున్నారని అట్టి నేరగాళ్లపట్ల జాగ్రత్తగా ఉండాలని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే గోల్డెన్ అవర్ టైంలోనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యలన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్



టౌన్ ఎస్సైలు టి. ప్రశాంత్ బాబు, శివ, మౌనిక, సైబర్ క్రైమ్ ఎస్సై కరుణాకర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



(జనసముద్రం న్యూస్ ఆగస్టు 30 2025)హుస్సేన్ నగర్ గ్రామం ఏఐఎంఐఎం అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మల్లాపూర్ మండలం లో పలువురు రాజకీయ నాయకులతో జరిపిన సమావేశంలో పాల్గొనడం జరిగింది.

# మోదీ మాతృమూర్తిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన..

**జనసముద్రం న్యూస్,హుజురాబాద్ ఆగస్టు30**
ఓటు చోరీ జరిగిందంటూ ఓటరు అధికార యాత్ర అంటూ కాంగ్రెస్ పార్టీ శుక్రవారం బీహార్ లో జరిగిన సభలో కొంత మంది రాహుల్ గాంధీ తొత్తులు మోదీ తల్లి మీద అసభ్య పదజాలంతో దూషిస్తూ నినదిస్తూ అవమానించటం జరిగింది.. దీనిని యావత్ భారతావని ఖండించింది.. హుజురాబాద్ లో బేషరతుగా కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీ కూడ మోదీ తల్లీ కి క్షమాపణలు చెప్పాలని హుజురాబాద్ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు.. ఇట్టి కార్యక్రమంలో వివిధ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**జన సముద్రం న్యూస్ 30 ఆగస్టు బిజినపల్లి**
బిజినపల్లి మండలం,పాలెంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాలలో తెలుగు, సాంస్కృతం విభాగంలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను సెప్టెంబర్ 1 సోమవారం సాయంత్రం 4గంటల లోపు కళాశాలలో సమర్పించాలని, దరఖాస్తుతో పాటు ఒక జత జిరాక్సు పత్రాలను అందజేయాలని కోరారు.పీజీలో 55 శాతం మార్కులు సాధించినవారు అర్హులని తెలిపారు. నెట్,సెట్ లేదా పిహెచ్ డి అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.



# అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

- అన్నదానం అనేది హిందూ సాంప్రదాయంలో ఒక పవిత్రమైన అత్యంత గొప్పదానం
- మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.30)**
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ బాలాజీ నగర్ డైమండ్ యూత్ యువజన సంఘం సమక్షంలో మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ అదేవిధంగా భగత్ సింగ్ యువజన సంఘంలో రాజబోయిన రాకేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ అన్నదానం (ఆహార దానం) అనేది హిందూ సంప్రదాయంలో ఒక పవిత్రమైన,అత్యంత గొప్ప దానం.అన్నం పరబ్రహ్మ స్వరూపమని భావించబడుతుంది.కాబట్టి ఆకలితో ఉన్నవారికి ఆహారాన్ని అందించడం ద్వారా గత కర్మలు తొలగిపోతాయని,పూర్వీకులకు మోక్షం లభిస్తుందని,దానకర్త జీవితంలో సద్భావన,సానుకూలత,కరుణ పెరుగుతాయని నమ్ముతారు.ఈ దానం గ్రహీతల ఆశీర్వాదాలను తెచ్చి, దాతకు పుణ్యాన్ని సంపాదించి పెడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బసాని పొన్నయ్య యాదవ్,సారా మురళి గౌడ్,రమేష్,సారా శ్రీనివాస్ గౌడ్,శివరాత్రి సురేష్,అనిల్ గౌడ్,నరేష్ యాదవ్,బాను యాదవ్,లోకేష్,వివిధ హోదాలో ఉన్న నాయకులు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 30**
మల్కాజిగిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి మరియు మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్ తో కలిసి మల్కాజిగిరి డివిజన్ లో ఉన్న పలు గణేష్ మహారాజ్ మండపాలను సందర్శించి స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

గాంధీ పార్క్,కేశవ్ నగర్,బగత్ సింగ్ నగర్,ఓల్డ్ నేరెడ్మెట్,ఎల్ బి నగర్,బల్రామ్ నగర్,కృప ఆనంద్ అపార్ట్మెంట్,ఆనంద్ బాగ్,శ్రీధర్ ఎంక్లేవ్,విష్ణుపురి కాలనీ,విష్ణుపురి ఎక్సటెన్షన్,రాజీవ్ గాంధీ నగర్,బాలసరస్వతి నగర్,నర్సింహ రెడ్డి నగర్,మారుతి నగర్,మల్కాజిగిరి చౌరస్తా,ఓల్డ్ మల్కాజిగిరి,లక్ష్మి సరస్వతి నగర్,దుర్గా నగర్ లలో పర్యటించడం జరిగింది.

బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు హన్మంత్ రావు,వెంకన్న,శ్రీనివాస్ గౌడ్,చిన్న యాదవ్,జనార్ధన్,బంటి,నవీన్,శ్రీకాంత్,హేమంత్,నరేష్ మరియు బి ఆర్ ఎస్ యువ నాయకులు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.



# గ్రామంలో జాతి వర్ణ మతం లింగ భేదాలకతీతంగా అందరూ సమానులే





**•మానవ విలువలను గుర్తు చేసుకొని వివక్ష రహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలి**

**• జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.30)

జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో జరిగిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మనిషికి సమాన హక్కులు, స్వేచ్ఛను అనుభవించేందుకు అవకాశం కల్పించే రోజే సివిల్స్ రైట్స్ డే అన్నారు. గ్రామంలో జాతి, వర్ణ, మతం, లింగ భేదాలకతీతంగా అందరూ సమానులే అన్నారు. మానవ విలువలను గుర్తు చేసుకొని వివక్షరహిత సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామంలో అందరూ పిల్లలు విద్య అభ్యసించే విధంగా చూడాలన్నారు. గ్రామంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని మండల స్థాయి అధికారులను ఆదేశించినారు. అలాగే గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసే వారిని సన్మానించారు. గ్రామ ప్రజలు వారి సమస్యల గురించి కలెక్టర్ కు తెలపడం జరిగింది. గ్రామానికి వచ్చే కరెంటు లైన్ ఫీడర్ మార్చాలని, ఎస్సీ లకు ఇచ్చిన సీలింగ్ భూమి ని కొంత మంది వ్యక్తులు కబ్జా చేసుకొని మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని వినతి పత్రాన్ని కలెక్టర్ కి ఇవ్వడం జరిగింది. ఎస్సీ కాలనీలో శిథిలావస్థలో ఉన్న మంచి నీళ్ల ట్యాంక్ తొలగించాలని కలెక్టర్ కు తెలిపారు. గ్రామంలో మురుగునీరు వ్యవస్థ సరిగా లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీని తదుపరి మండల స్థాయి అధికారులు గ్రామ ప్రజలతో కలిసి సహ పంక్తి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బర్రె సుదర్శన్ జిల్లా ఎస్సీ.ఎస్టీ.డివిఎంసి సభ్యులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లికుదురు గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో షీ టీం - భరోసా అవగాహన కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 30

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, తొర్రూరు సబ్ డివిజన్ పరిధిలోని నెల్లికుదురు గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నందు, నెల్లికుదురు పోలీస్, షీ టీం, భరోసా మరియు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం (ఏ హెచ్ టి యు) ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా నెల్లికుదురు పిఎస్ ఎస్ఐ రమేష్ బాబు, షీ టీం ఎస్సై సునంద విద్యార్థినులకు మార్గదర్శనం చేస్తూ %-యువత చెడు అలవాట్లకు లోను కాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని, అపరిచితుల ఫోన్ కాల్స్‌కి వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదని, వేధింపులు ఎదురైనప్పుడు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, 18 ఏళ్ల లోపు వారు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని స్పష్టంచేశారు. అలాగే విద్యార్థినుల భద్రతే షీ టీం ప్రధాన లక్ష్యం అని, మహిళలు ఎక్కువగా పరిచయమైన వ్యక్తుల నుండే వేధింపులకు గురవుతున్నారని, అలాంటి సందర్భాల్లో ఎటువంటి భయం లేకుండా షీ టీంను సంప్రదించాలి అని సూచించారు. ఫిర్యాదు దారుల వివరాలు ఎల్లప్పుడూ గోప్యంగా ఉంచబడతాయని నొక్కి చెప్పారు. ఫిర్యాదుల కోసం సంప్రదించవలసిన నంబర్లు: అత్యవసర నెంబర్ : 100షీ టీం వాట్సాప్ నెంబర్: 8712656935సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ: 1930విద్యార్థినులు టి. సేఫ్ యాప్ వినియోగించడం ద్వారా ప్రయాణాన్ని మరింత సురక్షితంగా చేసుకోవచ్చని,



సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయరాదని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు అధైర్యపడకుండా వెంటనే 1930 నెంబర్‌కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, పోక్సో చట్టం, మహిళా & బాలల రక్షణ చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎ. శ్రీనివాస్ రెడ్డి స్టూడెంట్స్ కౌన్సిలర్ ఎ. సుధాకర్ అధ్యాపక బృందం, షీ టీం, భరోసా మరియు అహటు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ మాతృమూర్తిపై అసభ్యకర భాష దూషణలు కాంగ్రెస్ కుసంస్కారానికి నిదర్శనం

**•రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి**

**•బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్**

చొప్పదండి (జనసముద్రం న్యూస్):

బిజెపి చొప్పదండి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో చొప్పదండి మండలంలోని ఆర్నకొండ గ్రామంలో రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ లో పాల్గొన్న సభా వేదికపై నుంచి ప్రధాని మోదీ మాతృమూర్తిని దూషిస్తూ అసభ్యకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ కుసంస్కారానికి నిదర్శనమని బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ అన్నారు. ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ వ్యాఖ్యలను నిరసిస్తూ మండల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మొగిలి మహేష్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ తల్లి గురించి అసభ్యకర వ్యాఖ్యలు, దూషణలతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాల స్థాయికి చేరుకుందన్నారు. ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న పనికిమాలిన రాజకీయాలను చూసి దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. మోడీ తల్లి పై రాహుల్ గాంధీ బీహార్లో నిర్వహించిన సభా వేదికగా ప్రధాని మోదీ తల్లిపై దూషణలు తలెత్తినందున ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని మహేష్ డిమాండ్ చేశారు. మోడీ తల్లి పేదరికంలో నుంచి వచ్చిన విలువలు నేర్పారని, అందువల్లే మోదీ ప్రధాని స్థాయికి చేరుకున్నారన్నారు. ఒక పేద తల్లి




కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేక పోతుందని మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాజీ మండలాధ్యక్షులు సింగిరెడ్డి భూమిరెడ్డి మొగిలి సారయ్య, మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, పెద్ది వీరేశం, ఎడ్ల సురేష్, దామెర మధుసూదన్ రెడ్డి, సాదుల రమేష్, కుక్కల అంజయ్య, గుండె వెంకటేష్ గసికంటి రవి, గొల్లపల్లి మునీందర్, కడారి హనుమంతు, మడ్డి పరశురాములు, దీకొండ అశోక్, యముండ్ల బక్కయ్య, ఇరుకుల్ల బాబు, జక్కుల జనార్ధన్, జంపయ్య తదితరులు పాల్గొన్నారు

## బస్వపురం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి 100కోట్ల నిధులు విడుదల చేయాలని సీఎంకు వినతి..

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బస్వపురం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి మరియు తిమ్మాపూర్ మరియు లప్పా నాయక్ తండాలోని పాత నిర్మాణాలకు పరిహారంగా 100కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని ఈ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కోరిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నకిరెకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఇతర ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మందుల సామేల్ , బాలూ నాయక్ , బత్తుల లక్ష్మా రెడ్డి , జైవీర్ రెడ్డి , ఎడమ బొజ్జు పాల్గొన్నారు



## రుద్రసేన వినాయక యూత్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజ



జనసముద్రం న్యూస్ : ఆగస్టు 30 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పెద్దపల్లి మండలంలోని తురకల మద్దికుంట గ్రామంలో రుద్రసేన వినాయక యూత్ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందని నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు ముందుండి నడిపారు ముక్కెర వేణు , ముక్కెర శ్రీనివాస్ , ముక్కెర అజయ్ , విలాసాగరం కిరణ్ కుమార్ , వేగోళపు సతీష్ , తిర్రి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో విద్యార్థులు గణపతి ఆకారంలో కూర్చొని చాటారు..

**వినాయక ఆకృతిలో విద్యార్థులు...**



జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి మండలంలోని వడపర్తి గ్రామంలో శ్రీనివాస రామానుజన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో విద్యార్థులు గణపతి ఆకారంలో కూర్చొని భారతదేశ ఐక్యతను హెచ్ చాటినట్లు ప్రిన్సిపాల్ శ్రీరాములు తెలిపారు. శనివారం గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థులకు ప్రసాదం పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం వినాయక ఆకృతిలో ఆకారంలో కూర్చోబెట్టి ఐక్యతను చాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీశైలం, రాజకుమార్, రజనీకాంత్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కృషి ఐటిఐ లో గణేష్ ఉత్సవాలు

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



కృషి ఐటీఐ లో వినాయక చవితి నవరాత్రి సాంస్కృతిక భాగంగా కృషి ఐటీఐ క్యాంపస్ నందు ఉట్టి ఉత్సవాలను యాజమాన్యం నిర్వహించారు. ఈ సందర్భంగా కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కృషి ఐటిఐ కళాశాల విద్యార్థులు డీజే చప్పుడు లేకుండా కేవలం భజన మరియు సంస్కృతిక కార్యక్రమాలతోనే ఈ నవరాత్రులు జరుపుకుంటున్నారు. విద్యార్థులు వారి యొక్క భక్తిశ్రద్ధలతో ఆ గణాధిపతుడుని పూజించాలని వారి పూజాఫలం ఆలకించి మా విద్యార్థులకు ఆశీస్సులు ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తో పాటు గడ్డం శ్రీనివాస్, బచ్చు రాజేశ్వర్ ,వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ లు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో కృషి ఐటిఐ ప్రిన్సిపల్ నామోజు రమేష్, శ్రీ వాగ్దేవి జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రావణ్ రెడ్డి, శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ యాకుబ్ బాబా, శ్యామ్ కుమార్, పాండురంగం, నాగమల్లేష్ సుమలత, మోయిన్, దీపిక, ఆర్తి, కృష్ణ కుమార్ మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## మధ్యాహ్న భోజన కార్మికులకు చీరల పంపిణీ

**గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**

జనసముద్రం న్యూస్ ఆగస్టు 31, 2025 ఎల్కతుర్తి మండలం.





కరీంనగర్ జిల్లా హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండల పరిధిలోని వల్లభాపూర్ ఎల్కతుర్తి, దామెర, చింతలపల్లి గ్రామాలలో గల జిల్లా పరిషత్ హై స్కూల్స్, ప్రైమరీ స్కూల్స్ లలో పనిచేస్తున్న 24 మంది మధ్యాహ్న భోజన కార్మికులకు చీరలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ అందించారు ఈ చీరలను ఆయా పాఠశాలలకు స్వయంగా వెళ్లి పంపిణీ చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి సదానందం, ఏ వెంకట్ రమణ రెడ్డి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, నాగయ్య ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, రిటైర్డ్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శివలింగ పూజ

**●శివనామ స్మరణతో మారుమోగిన గణేశుని మండపం**

**జనసముద్రం న్యూస్,హుజురాబాద్ ఆగస్టు30**





హుజురాబాద్ స్థానిక పట్టణంలోని విద్యానగర్ బాలమిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర దశమ వార్షికోత్సవ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడో రోజు అయిన శుక్రవారం రాత్రి గణేశుని మండపం ఎదుట పిండి దీపాల ప్రమిదలతో దీపాలు వెలిగించి శివలింగ పూజ ఘనంగా నిర్వహించారు. అత్యంత వైభవంగా కన్నులు చెమ్మగిలే విధంగా దీపాల కాంతులతో లింగానికి పూజను భక్తులు నిర్వహించారు. ఈ దీపాల వెలుగులు భక్తులందరిని పరవశింప చేసింది. భక్తులు, మహిళలు మంగళ హారతులతో శివనామ స్మరణతో దీపాలు వెలిగించి మారేడు పత్రి, పూలు పండ్లు కొబ్బరికాయలు నైవేద్యంతో పూజలు చేశారు. పూజారి హరికృష్ణ ఆధ్వర్యంలో నమ్మకం- చమకం, లింగాష్టకం, బిల్వాష్టకం శివనామ శతనామావళి, మొదలగు వేద మంత్ర ఉచ్చారణతో పూజలు నిర్వహించడం జరిగింది. ప్రతి భక్తుడు"ఓం నమశ్శివాయ", "హర హర మహాదేవ శంభో శివ శంకర"అనే స్మరణ చేసుకుంటూ దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు చేశారు. అలాగే భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రసాదాలు తెచ్చి స్వామివారికి నివేదించి, భక్తులకు పంచారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సబ్బని శివాజీ, దేవోజు శ్రీనివాస్, రాజు, కన్నం శ్రీనివాస్, కేసరి మధుకర్ రావు, పబ్బు అయిలయ్య, మూషం శ్రీనివాస్, ఎదురుగట్ల రమేష్, నాగరాజు, పల్లెల అభిరామ్ తదితరులతో పాటు మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్, యాళ్ల సంజీవ రెడ్డి, చీటి లక్ష్మారెడ్డి, తాడూరి రామస్వామి, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ పోరండ్ల సమ్మయ్య, బెదరకోట శ్రీనివాస్, క్యాస అశోక్, కర్ణకంటి శ్రీనివాస్, పుల్లూరి సత్యనారాయణ తో పాటు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**జర్నలిస్టుల కు చిరు సన్మానం....**

బాలమిత్ర యూత్ అసోసియేషన్ సారథ్యంలో గణపతి నవరాత్రి దశమ వార్షికోత్సవ సందర్భంగా స్థానిక జర్నలిస్టులకు నిర్వాహకులు చిరు సత్కారంతో ఘనంగా వేదమంత్రోసిచ్చరణతో సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టులు స్వర్ణోదయం పత్రిక మండల యాదగిరి, తలకొక్కుల హరిప్రసాద్ సూర్య పత్రిక రూరల్, పల్లె సతీష్ జనం పవర్, కేసరి మధుకర్ రావు తెలంగాణ కేసరి పత్రిక సన్మానం అందుకున్న వారిలో ఉన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం శిక్షాహరం

**... అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ అర్వపల్లి కృష్ణ తేజ**

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు30**






మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్ లో గల తెలంగాణ గిరిజన బాలికల డిగ్రీ కళాశాల మహబూబాబాద్ లో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆశ స్కీమ్ లో భాగంగా న్యాయచైతన్య సదస్సును నిర్వహించడం జరిగింది, ఈ సదస్సును ఉద్దేశించి జడ్జి అర్వపల్లి కృష్ణ తేజ మాట్లాడుతూ ఈ విధంగా చెప్పారు. సమాజంలో మూఢనమ్మకాలు ఆచారాలను అనుసరించి కొంతమంది ఇప్పటికీ బాలికలకు వివాహ వయసు రాకుండానే వివాహాలు చేస్తున్నారు దీని మూలంగా పిల్లల్లో శారీరక మానసికంగా పరివర్తన చెందకపోవడం వలన తల్లి మరియు పిల్లల మరణాలు ఎక్కువవుతున్నాయని వీటిని రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు చిన్న పిల్లలకు వివాహాలు చేస్తే చేసినవారు అందుకు ప్రోత్సహించిన వారు కూడా శిక్షాహరులని చెప్పారు బాల్య వివాహాలు గురించి తెలిసినవారు 1098 లేదా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు సమాచారం అందించవచ్చని అలా సమాచారాన్ని ఇచ్చిన వారి పేర్లను రహస్యంగా ఉంచబడతాయని ఈ సందర్భంగా జడ్జి తెలియజేశారు. పొక్సో చట్టం దాని పర్యవసానాలు శిక్షలు మొదలైన వాటి గురించి వివరించారు. దీని ప్రకారం బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. బిందు మాధవి మరియు ఒకటవ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ మౌనిక పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలి

**బీజేపీ మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్**

**జనసముద్రం న్యూస్ ఆగస్టు31 కరీంనగర్ జిల్లా గంగాధర**



ప్రధాని మోదీ మాతృమూర్తి పై అసభ్యకర భాష ,దూషణలు కాంగ్రెస్ కుసంస్కారానికి నిదర్శనంకాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీహార్ లో పాల్గొన్న సభా వేదికపై నుంచి ప్రధాని మోదీ మాతృమూర్తిని దూషిస్తూ , అసభ్యకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ కుసంస్కారానికి నిదర్శనమని బీజేపీ మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ అన్నారుప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ వ్యాఖ్యలను నిరసిస్తూ గంగాధర మండల శాఖ ఆధ్వర్యంలో గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో శనివారం రోజున రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న. గంగాధర మండల శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ.......

ప్రధాని మోదీ తల్లి గురించి అసభ్యకర వ్యాఖ్యలు , దూషణలతో కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాల స్థాయికి చేరుకుందన్నారు. ఆ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేస్తున్న పనికిమాలిన రాజకీయాలను చూసి దేశవ్యాప్తంగా ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. మోడీ తల్లి పై రాహుల్ గాంధీ బీహార్లో నిర్వహించిన సభా వేదికగా ప్రధాని మోదీ తల్లిపై దూషణలు తలెత్తినందున ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మోడీ తల్లి పేదరికంలో నుంచి వచ్చిన విలువలు నేర్పారని, అందువల్లే మోదీ ప్రధాని స్థాయికి చేరుకున్నారన్నారు. ఒక పేద తల్లి కుమారుడు 11 ఏళ్లుగా ప్రధాని పీఠంపై ఉండడాన్ని కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతుందన్నారు. మోడీ తల్లిని దూషిస్తూ కాంగ్రెస్ నేతలు చేసిన అసభ్యకర భాషను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ఈ సందర్భంగా కోరారూ.

ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తుమ్ నారాయణ, జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్ కుమార్,జిల్లా కౌన్సిల్ నెంబర్ సదాల భాస్కర్,ఎట్టెపు కనకయ్య , శ్రీపతి రాజేంద్రప్రసాద్,
పెంచాల రాములు,ఆకుల మనోహర్,రేండ్ల శ్రీనివాస్, వోడ్నాల రాజు ,బొమ్మ కంటి రాజిరెడ్డి,గాలిపెల్లి శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, సుంకె అనిల్, చిందం ఆంజనేయులు,హర్షరాజు, తూమ్ కరుణాకర్ ,రేగుల భార్గవ్, పెద్దపెల్లి కొమరయ్య, పేరుకు శంకర్,వేముల గంగన్న, కొప్పుల నాగరాజు, కడపల తిరుపతి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరు.

**●తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో మోడల్ స్కూల్ 6.7.8.9.వ తరగతి విద్యార్థులకు అడ్మిషన్లు కలవు.**

**జనసముద్రం న్యూస్ 31 ఆగస్ట్ 2025**



ఎల్కతుర్తి మండలం.
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ ఆదేశానుసారం తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో 6 7 8 9 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుచున్నవి కావున ఆసక్తిగలవిద్యార్థిని విద్యార్థులు సెప్టెంబర్ 03 తారీకు లోపు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఎల్కతుర్తి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ దేవులపల్లి శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు

## వినూత్న కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఆగస్టు.30)**



జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధి అవుషాపూర్ వినూత్న కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వినాయక పూజా కార్యక్రమం నిర్వహించి,అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బత్తిని రమణరెడ్డి,సొసైటీ సభ్యులు ఎల్సాని ఐలయ్య యాదవ్,ఎల్సాని వీరేష్ యాదవ్,కందకట్ల సుధాకర్ రెడ్డి,కొత్త జగదీష్ గుప్తా,సారా శ్రీనివాస్,దుర్గాప్రసాద్,ఎల్సాని సతీష్ యాదవ్,నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి,పన్నాల కొండల్ రెడ్డి,కావడి మాధవరెడ్డి,గోపాల్ రెడ్డి,కవాడి వామన్ రెడ్డి,డొంకేని బిక్షపతి గౌడ్,శంకర్ గౌడ్,లింగం యాదవ్,మాజీ సర్పంచ్ రమేష్,బొడిగె శ్రీనివాస్ గౌడ్,మహిళలు,కాలనీ ప్రజలు తదితరులు లు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న దయ్యాల గట్టయ్య కురుమ



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.30)**

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్: -వినాయక చవితి సందర్భంగా విఘ్నేశ్వరుని మంటపం ఏర్పాటు చేసిన ఘట్కేసర్ కురుమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దయ్యాల గట్టయ్య శనివారం రోజున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజాలు నిర్వహించి,అనంతరం అన్న ప్రసాద వితరణ చేయించడం జరిగింది.స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గట్టయ్య కుటుంబ సభ్యులు,కాలనీ ప్రజలు.ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం లాగానే అన్న ప్రసాద వితరణ చేయించడం,చాలా సంతోషంగా ఉందని,ఆ స్వామివారి ఆశీస్సులు ఘట్కేసర్ మున్సిపాలిటీ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.ఈ యొక్క అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క యువజన సంఘాల సభ్యులకు,కుటుంబ సభ్యులకు,మున్సిపాలిటీ ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోండి సీనియర్ సివిల్ జడ్జ్ శాలిని




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 30**

మహబూబాబాద్ జిల్లా లో
సీనియర్ సివిల్ జడ్జ్ మరియు
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శాలిని ఈరోజు జిల్లా కేంద్రంలోని ఉప కారాగారాన్ని సందర్శించి జైల్లో ఉండే ఖైదీలకు కూడా చట్టం గురించి అవగాహన ఉండాలని వారికి న్యాయ చైతన్య సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతూ ఖైదీలు ఉచిత న్యాయ సహాయాన్ని ఉపయోగించుకొని జైలు నుండి బయటపడాలని అదేవిధంగా వారి మీ ప్రవర్తనలో మార్పు రావాలని తిరిగి మళ్లీ జైలు వైపు చూడకుండా ఉండాలని ఆశిస్తున్నట్లుగా జడ్జి చెప్పారు ఎవరైనా ఖైదీలు తప్పులు ఒప్పుకున్నట్లయితే వారికి వారికి శిక్ష నుంచి మినహాయింపు ఇచ్చే అవకాశం ఉన్నట్లుగా తెలియజేశారు ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఖైదీలకు ఉన్న సదుపాయాల గురించి వారికి అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు ఖైదీల రూములలో శుభ్రత వారి ఆరోగ్యం మొదలైన విషయాల గురించి జైలు సూపరిండెంట్ మల్లెల శ్రీనివాస్ ను అడిగి తెలుసుకున్నారు

## జెండా యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**జనసముద్రం న్యూస్,చిన్న శంకరంపేట మండలం, ఆగస్టు 30, మెదక్ జిల్లా**



వినాయక చవితిని పురస్కరించుకొని చిన్నశంకరంపేట మండలం గజగట్లపల్లి లో జెండా యూత్ అధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 1500 మందికి పైగా అన్నదాన కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు. దాతల సహకారంతో ప్రతి యేడు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాకులు తెలిపారు. కార్యక్రమంలో జండా యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హైస్కూల్ విద్యార్థులకు స్టీల్ ప్లేట్ల పంపిణీ



**జనసముద్రంన్యూస్ కరీంనగర్ జిల్లా సైదాపూర్ ఆగస్టు30**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ సైదాపూర్ మండలంలోని అమన గుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో చదువుతున్న 25 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై జితేందర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ గత 15 సంవత్సరముల నుండి ప్రభుత్వ సెక్టార్ లో చదువుతున్నటువంటి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, మధ్యాహ్న భోజనం చేయుటకు సీల్ ప్లేట్లు, పదవ తరగతి విద్యార్థులకు మ్యాస్ అండ్ సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి బహుమతులు అందించడం, పదవ తరగతి లో మంచి మార్కులు సాధించిన స్కూల్ టాపర్స్ కు మెడిటోరియస్ అవార్డ్స్ ఇవ్వడం, మధ్యాహ్న భోజన కార్మికులకు చీరలు పంపిణీ చేయడం సమాజంలో వివిధ రకాల సేవ కార్యక్రమం చేయడము జరిగిందని తెలిపారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం అభినందనీయమని మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ సమాజంలో చేస్తున్న సేవలు అమూల్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, తిరుపతి సాంబయ్య, సహెూదరు సాదిక్ రవి, ఖదీర్ భాష, రిటైర్డ్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

# అన్ని దానాలలో కన్నా అన్నదానం మిన్న

## కుటుంబ సమేతంగా వినాయకుడికి పూజలు నిర్వహించిన ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులు





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 30:**

అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని ప్రతి ఒక్కరూ కుల,మత బేధాలకతీతంగా భక్తి భావాన్ని అలవర్చుకుని సన్మార్గంలో నడవాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని స్థానిక లక్కిరెడ్డిపల్లె స్టేట్ బ్యాంక్ సమీపంలో నీ వినాయక మంటపాల వద్ద భక్తులకు గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీపీ సుదర్శన్ రెడ్డి కుటుంబలు ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు , కార్యకర్తలతో కలిసి వినాయక ప్రతిమ వద్ద సతీ సమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి ఎంపీపీ సుదర్శన్ రెడ్డి , ఏపీవో సురేంద్ర నాథరెడ్డి లు స్వామివారికి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. వెయ్యి మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సుదర్శన్ రెడ్డి, సురేంద్రనాథ్ రెడ్డి కుటుంబ సభ్యులను కమిటీ నిర్వాహకులు దుశ్యాలు వాళ్ళతో సత్కరించి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన గొప్ప అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదమును వడ్డించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో హిందూ, ముస్లిం అనే కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ వినాయక చవితి పండుగను సోదర భావంతో కలిసిమెలిసి పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు. ప్రతి ఒక్కరికి వినాయకుడు ఆశీస్సులు ఉండాలని, ఆదిదేవుడు గణపతి దేవుడు ఆశీస్సులతో మంచి వర్షాలు కురిసి ఈ ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని కోరుతున్నామన్నారు. ప్రతి ఏటా ఈ ప్రాంతంలో వినాయక మండపం ఏర్పాటు చేసి దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహింపచేస్తుండడం అభినందనీయమని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు రఘునాథ, ప్రసాద్ యాదవ్, కులయప్ప, చంద్ర, శ్రీనివాసులు, శంకర, ఉప మండల అధ్యక్షులు సుబ్బరాయుడు, సర్పంచులు వెంకట్ నారాయణ రెడ్డి, గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దస్తగిరి,లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు దుర్గయ్య, ఉప సర్పంచులు సంజీవరెడ్డి, మైనార్టీ నాయకులు చాన్ బాషా, జాకీర్, కాజా, కదిర్, సాహెబ్,సద్దాం, వైయస్సార్సీపి నాయకులు సభాపతి నాయుడు, నాగ శేషారెడ్డి, బన్ రెడ్డి శంకర్ రెడ్డి, తోపురెడ్డి గోపాల్ రెడ్డి, తోపురెడ్డి మల్రెడ్డి ,ఢిల్లీ విశ్వనాథరెడ్డి, కొండ ఓబుల్ రెడ్డి, నాగముని, నారద, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పౌరాణిక నాటక రంగమే తన ఊపిరిగా ప్రాణముగా భావించి నాటికి నేటికి మేటి మాయల మరాఠీ (పుంజా కృష్ణారావు)





**జనసముద్రం న్యూస్ ఆగస్టు 30 ( పామిడి రూరల్)**

పౌరాణిక నాటక రంగమే తన ఊపిరిగా ప్రాణముగా భావించి కళాకారునిగా జీవితాన్ని అర్పించిన పుంజా కృష్ణారావు యాదవ్ నాటికి నేటికి మేటి మాయలమరాఠీగా పేరు ప్రఖ్యాతలు పొందుతూనే ఉన్నారు. ఈయన అనంతపురం జిల్లా పామిడి మండలంలో సొరకాయలపేట గ్రామంలోని గొల్ల పుంజా గంగన్న, పుంజా గంగమ్మ దంపతులకు నాల్గవ కుమారునిగా 1960లో కృష్ణాష్టమి రోజున జన్మించాడు. 1983లో జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కాలేజీలో బిఎ చదువులు పూర్తి చేశారు. అదే సంవత్సరం తన స్వగ్రామంలో గయోపాఖ్యానం అను పౌరాణిక రంగస్థలం నాటకం శిక్షణ పొందుతుండగా చిలకించడానికి పోయినందుకు బలరాముని పాత్రను కట్టిపెట్టారు. అప్పటినుండి కళా రంగంపై ఆకర్షవంతులై నిరుద్యోగస్తులై నిలిచిపోయారు. ఆనాటి నుండి దుర్యోధన, విశ్వామిత్రుడు, వీరబాహుడు,మాయలమరాఠిగా పలు పాత్రలలో పౌరాణిక రంగస్థల వేదికలపై 1045 ప్రదర్శనలలో తన నటనా చాతుర్యం కనపరి పండితులు పామరులు ఆ బాల గోపాలములచే ప్రశంసలు అందుకుంటున్నారు. మాయల మరాఠీగా వేదికపై ఉరుములు లాంటి నవ్వులు,పిడుగులు లాంటికేరింతలు,పళ్ళు కొరికే శబ్దాల హావభావాలతో అట్టహాసాలతో నడుస్తున్నంత సేపు ప్రేక్షకులు కేరింతలువిజిల్‌చప్పట్లతోమారు మరుగుతాయి.

ఈయన రాయలసీమ,ఆంధ్ర,కోస్తా ప్రాంతాలలోనే కాక కర్ణాటక ప్రాంతంలో కూడా నాటక ప్రదర్శనలు ఇచ్చాడు. సత్యసాయిబాబా 80వ జన్మదినోత్సవాల సందర్భంగా కృష్ణ కళామందిరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పౌరాణిక నాటక పోటీలలో బాలనాగమ్మ పూర్తినాటకంలో మాయలమరాఠీ గా పూర్తిస్థాయిలో నటించి ప్రథమ స్థానంతో పాటు 25,000 నగదు బహుమతి పొందారు స్టేట్ ప్రైజ్ విన్నర్ గా పేరొందినారు.అదే వేదికపై కలెక్టర్ రజిత్ భార్గవ్, మంత్రులు రఘువీరారెడ్డి, శైలజనాథ్ చేతుల మీదుగాప్రశంసాపత్రాలుబహుమతులుఅందుకున్నారు. లలిత కళాపరిషత్తులో ఉత్తమ నటుడిగా కలెక్టర్ గురుదాసు, జాయింట్ కలెక్టర్అనిత రామచంద్రన్, డిపిఆర్ఓ తిమ్మప్ప, ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, సినీ యాక్టర్ హీరో నరేష్ తదితరుల చేతుల మీదుగా మినీ నంది అవార్డుతో పాటు సన్మానంపొందారు. ఇలాంటివి తను 42 సంవత్సరాల కళా జీవితంలో కొన్ని వందల సన్మానాలు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఇది అతని జీవిత ఘట్టం,ప్రవృత్తి 30 సంవత్సరములుగా పత్రికా రంగంలో సీనియర్ పాత్రికేయునిగా కొనసాగుతున్నారు.

# తిమ్మాపురం లో నిమజ్జనానికి తరలి వెళ్తున్న విఘ్నేశ్వర స్వామి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 30 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారక తిరుమల మండలం తిమ్మాపురం గ్రామంలో విఘ్నేశ్వరస్వామి వారి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన గణపతి స్వామి వారి ఊరేగింపు తీన్మార్ డప్పులతో చిత్ర విచిత్ర వేషాలతో మంగళ వాయిద్యాలతో మేళతాళాల నడుమ ఊరేగింపుగా పురవీధుల్లో భక్తులకి దర్శనమిచ్చి అనంతరం నిమజ్జనించారు. అంగరంగ వైభవంగా జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు , ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఘంట శ్రీనివాసరావు , ఎంపీటీసీ సభ్యులు శ్రీమతి కొయ్యలముడి వెంకట సరిత రామ్మోహన్ రావు , నీటి సంఘం అధ్యక్షులు ఆచంట సోమకేశ్వర రావు ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్,సీనియర్‌నాయకులుఆచంటసత్యనారాయణ , గరిమెళ్ళ రాంబాబు , వార్డు సభ్యులు మంద్రాజు ప్రభాకర్ , వడ్లపట్ల ధర్మయ్య ,గ్రామపార్టీ నాయకులు ఘంట రాజు , ఏపూరి కిషోర్ ,ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు





H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# గోదావరి పరివాహ ప్రాంతాలను సందర్శించిన తాసిల్దార్ ఎంపీడీవో





**జనసముద్రం ప్రతినిధి జన్నరం మండలం.ఆగస్టు 30**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ధర్మారం బాదం పెల్లి చింతగూడ గ్రామాలను సందర్శించిన జన్నారంమండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఉమర్ షరీఫ్ గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇటు కడెం ప్రాజెక్టు అటు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి కొన్నివేల క్యూ సెక్కుల నీటిని గోదావరికి వదలడంతో గోదావరి పరివాహ ప్రాంతాలలో ఉన్న వరి పొలాలు పత్తి చేనులు పామ్ ఆయిల్ తోటలు నీట మునిగి రైతులు చాలా నష్టపోయారు

అందువల్ల ఈరోజు ఈ గ్రామాలన్నింటిని తిరిగి సందర్శించారు

అనంతరం వారు మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు వారు ధైర్యం చెప్పారు గోదావరి నీరు తగ్గుముఖం పట్టిన వెంటనే జన్నారం మండల అగ్రికల్చర్ ఆఫీసర్ సంగీత పర్యటించి నష్టపోయిన పొలాలను చేన్లను వాటన్నింటిని సర్వే చేసి ఆ నివేదికను తక్షణమే తాసిల్దార్ ఆఫీస్ లో అప్పచెప్పాలని అన్నారు వెంటనే ఆ నివేదికను కలెక్టర్ కు పంపుతామని వారు అన్నారు నష్టపోయిన రైతులు అధైర్య పడద్దని ప్రభుత్వం తప్పకుండా మిమ్ములను ఆదుకునే విధంగా పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి మీకు నష్టపరిహారం అందేలా చూస్తామని చెప్పారు ఈరోజు నుండి పశువులను మేకలు గొర్లను మేపేవారు మరియు చేపల వేటకు వెళ్లేవారు గోదావరి హరిహర ప్రాంతాలకు వెళ్ళవద్దని వారు కోరారు ఈ యొక్క కార్యక్రమంలో జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఎంపీడీవో ఉమర్ షరీఫ్ ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కృషి

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఆగస్టు 30:**

ఖానాపూర్ నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి తర్వాత కృషి చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

శనివారం హైదరాబాదులో అసెంబ్లీ సమావేశాల అనంతరం శాసన సభ ఛాంబర్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు కలిశారు.

ఉట్నూర్ లోని బిఈడి కాలేజీలో బోధన బోధన సిబ్బంది నియమించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

ఎమ్మెల్యే తో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే బీఈడీ కళాశాలలో బోధన సిబ్బంది నియమించేల చర్యలు చేపడతానని హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు.

కడెం ప్రాజెక్టుపై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు అ. ఇటీవల భారీ వర్షాలతో నష్టపోయిన పంటలు, కోతకు గురైన రోడ్ల గురించి పూర్తి వివరాలు కలెక్టర్ల ద్వారా సి ఎస్ కు పంపాలని సూచించారు.

రానున్న రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలసమస్యలుతెలుసుకొనివాటినివెంటనేపరిష్కరించేలా సూచించారు.

వర్ష ప్రభావం ఉన్న ప్రాంతాల్లో సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండేలా చూడాలని సూచించారు.

# కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన టి పి సి సి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు



**కోరుట్ల నియోజకవర్గం (జనసముద్రం న్యూస్ ఆగస్టు 30)**

పెద్దాపూర్ :మాజీ జడ్పిటిసి లక్ష్మీ – శ్రీనివాస్ రెడ్డిల కుమారుడు శ్రీకర్ కాకతీయ కెనాల్ గల్లంతయ్యాడు బుధవారం వినాయకుని తరలించే క్రమంలో పెద్దాపూర్ సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి వాగులో పడిపోయింది ప్రమాదంలో నలుగురిలో ముగ్గురు సురక్షితంగా ప్రమాదం నుండి బయటపడగా శ్రీకర్ మాత్రం వాగులో గల్లంతయ్యాడు విషయం తెలుసుకున్న టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మాజీ జడ్పిటిసి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు.

వారుప్రమాదానికిగలకారణాలనుఅడిగి తెలుసుకున్నారు. వారితో వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్ కిసాన్ సెల్ జాయింట్ కోనేటర్ వాకిట్ సత్యం రెడ్డి మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి నాయకులు నాగరాజ్ గిరిధర్ కల్లెడ గంగాధర్ రాజశేఖర్ రెడ్డి ఇప్పపెల్లి గణేష్ జాఫర్ అశోక్ రాహుల్ సమీర్శ్రీకాంత్‌రాజేందర్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# నిమజ్జనానికి తరలి వెళ్ళిన యర్రబాలెం గణేషుడు

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఆగస్టు 30**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలో వినాయక చవితి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతిని శనివారం గ్రామంలోనిపురవీధుల్లోఊరేగించిఅనంతరం నిమజ్జనం చేశారు.

ఈ సందర్భంగా ఢీజే ఏర్పాటు చేసి బాణాసంచా కాలుస్తూ పాటలతో యువకులు, చిన్నారుల కుంకుమ చల్లుకుంటూ నృత్యాలతో సందడి చేశారు.

ఈ నిమజ్జనం కార్యక్రమంలో వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య మరియు గంధం నాగేంద్రబాబు, మిరియాల వెంకటేష్ , పాటి రామ్మూర్తి, పాటిబుజ్జోడు,గోనుగుంట్లమల్లయ్య,అశోక్, బాలబోయిన లక్ష్మయ్య ,నాగవాసుపలువురుజనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.





# మహిళ ప్రాణాలు కాపాడిన ధర్మపురి బ్లూకోల్ట్ కానిస్టేబుల్ రణధీర్ గౌడ్



**జగిత్యాల ఆగస్టు 30 జనసముద్రం జిల్లా ప్రతినిధి**

చొప్పదండి మండలం అర్నకొండ గ్రామానికి చెందిన ముప్పిడి అనిత కుటుంబం కలహాల నేపథ్యంలో రాయపట్నం గోదావరి బ్రిడ్జి వద్ద గోదావరి లో దూకి ఆత్మహత్య చేసుకోవడానికి వచ్చింది. అక్కడే విధుల్లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ రణధీర్ గమనించి కాపాడారు.అనంతరం ఆమె ఆత్మహత్య ప్రయత్నానికి గల కారణాలను తెలుసుకొని ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చి బంధువులకు అప్పగించడం జరిగింది.

# ఆర్టీసీ స్టాప్ అంటే ఇలా ఉండాలి :ప్రయాణికులఅభి ప్రాయం



**జనసముద్రం న్యూస్,జిల్లా ఇంచార్జి తేది ఆగస్టు 30**

అల్లూరి జిల్లా రంపచోడవరం టూ పాడేరు బస్సు విధిలు నిర్వహించిన ఆర్ టీ సి స్టాప్ పాజింజర్లను ఎంతో గౌరవిస్తూ బస్సు లోకి ఎక్కించి కొంటూ అందర్నీ చక్కగా మర్యాదగా చీటుల్లో కూర్చొ బెట్టి టిక్కట్లు కొడుతూ తన చీటు కూడ ఇచ్చి నిలబడి ప్రయాణం చేస్తున్నారు, అది చూసి ఆర్ టీ సి స్టాఫ్ అంటే ఇలా ఉండాలి అని ప్రయాణికులు హార్షం వ్యక్తపారుచున్నారు ఇటువంటి స్టాప్ ను అధికారులుగుర్తించిఅభినందించాలనిపలువురు అభిప్రాయంవ్యక్తం

## జీలుగుమిల్లి మండలం దర్భగూడెం లోని సెయింట్ పీటర్స్ అండ్ పాల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూలు లో శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది.

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది**

ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి ఎస్ఐ వి.కాంతి కుమార్ పాల్గొని విద్యార్థులకు పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల ప్రమాదాలు గురించి అవగాహన కల్పించారు. చిన్నారుల రక్షణ చట్టాల ప్రాముఖ్యతతో పాటు,ఇంటర్నెట్వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రశ్నలు అడగగా, అధికారులు సమగ్ర సమాధానాలు ఇచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో అవగాహన పెంచి



సమాజానికిమేలు చేస్తాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

## స్త్రీ శక్తి" భారీ బహిరంగ సభను విజయవంతం చేసిన మహిళలకు కృతజ్ఞతలు : కటికల బాలకృష్ణ



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి , ఆగస్టు 30:**

కారంపూడిలో శుక్రవారం "స్త్రీ శక్తి" భారీ బహిరంగ సభకు మండలంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసిన మహిళలకు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణం అనుకూలించి ముమ్మరంగా పొలం పనులు సాగుతున్నా కూడా లెక్క చేయకుండా మహిళలందరూ తమ పనులను పక్కన పెట్టి.. స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం విజయోత్సవ భారీ బహిరంగ సభకు అంచనాకు మించి ఎక్కువ మొత్తంలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని అన్నారు. పల్నాడు జిల్లాలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం నాలుగు నెలలో ఇలాంటి భారీ బహిరంగ సభను ఎన్నడూ చూడలేదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారని, కార్యక్రమం ఏర్పాటుకు సహకరించిన మండలంలోని గ్రామ, మండల నాయకులకు, కార్యకర్తలకు బాలకృష్ణ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## 13వ వార్డులోని వినాయక విగ్రహం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమం









**జనసముద్రం న్యూస్, మాచర్ల, ఆగస్టు 30**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 13వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్ ,పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు, టిడిపి నాయకులు యెనుముల కేశవరెడ్డి, కజ్జం సైదయ్య, యాగంటి మల్లికార్జునరావు, మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, గురవారెడ్డి, కంభంపాటి అనిల్ కుమార్, కౌన్సిలర్ సుభాని, దస్తగిరి, బిజెపి టౌన్ అధ్యక్షులు క్రాంతి కుమార్, అన్వర్, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, ఏఈ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన 13వ వార్డు ప్రజలకు, ఉత్సవ కమిటీకి మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ద్వారకాతిరుమలలో ఘనంగా అన్న సమారాధన.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 30 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల స్థానిక సూపర్ బజార్ సెంటర్లో రెండవ వార్షికోత్సవం పురస్కరించుకునిసందర్భంగాగణేష్నవరాత్రిఉత్సవాలుఅట్టహాసంగానిర్వహిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం కుంకులమ్మ ట్రక్ ఆటో యూనియన్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు 5000 మంది పైగా భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ , ఇమ్మడి శ్రీనివాసరావు, చందర్రావు, ట్రక్ ఆటో యూనియన్ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు భక్తులకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## నిమజ్జనానికి తరలి వెళ్తున్న శ్రీ జ్ఞాన గణపతి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఆగస్టు 30 ద్వారకాతిరుమల ప్రతినిధి.**





ద్వారకాతిరుమల మండలం గుండుగోలనుకుంట గ్రామంలో శ్రీ జ్ఞాన గణపతి స్వామి వారు మూడు రోజులు పూజా కార్యక్రమాలు ముగించుకుని నాలుగవ రోజు శనివారం నాడు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించిస్వామివారిని సుందర పరిమళాలను వెదజల్లే పూలతోఅలంకరించి పురవీధుల్లో చిత్ర విచిత్ర వేషధారణలతో మంగళ వాయిద్యాలతో మేళా తాళాల నడుమ ఊరేగింపుగా భక్తులకి దర్శనమిచ్చి , ప్రసాదాలను అందజేసి అనంతరం నిమజ్జనం పూర్తి చేశారు.

## వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న మండిపల్లి నిచ్చల నాగిరెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 30**

లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం రాచపల్లిలో బిజెపి మండల అధ్యక్షుడు కొండూరు
వెంకట రామరాజు ఆహ్వానం మేరకు విచ్చేసిన రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి... మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తనయుడు మండిపల్లి నిచ్చల్ నాగిరెడ్డి, మండల ఇంచార్జ్ మదన్ మోహన్
వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పలువురు నాయకులు వినాయక భక్తులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్సిపి నేతల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఆగస్టు 30 ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ద్వారకాతిరుమల శ్రీకృష్ణదేవరాయల కాపు కళ్యాణ ఫంక్షన్ హాలు నందు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్త పొంగులేటి నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ద్వారకాతిరుమల వైయస్సార్సీపి నేతలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి టౌన్ ప్రెసిడెంట్ ఏసుబాబు, ఎంపీటీసీలు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, రుద్ర శివ మరియు మాజీ టౌన్ ప్రెసిడెంట్ ఉక్కర్తి వెంకటరావు, సీనియర్ నాయకులు చిలుకూరిచంద్రం, చిలుకూరినాగ సుబ్రహ్మణ్యం, రామాలయం కేశవాచార్యులు, బొంతు శీను వర్మ తాడేపల్లి రమేష్ పెద్దిరాజు బొండాడ సాత్వికరావు, మూలకాల పానకాలు, నడికట్టు సీతారామాంజనేయులు , పోనమాల ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పురాతన శాసనాలు విగ్రహాల ధ్వంసం

**-పట్టించుకునే వారు కరువు.**
**-అధికారులకు ఈ ఘటనపై సమాచారం చేరవేసిన స్పందన లేదు.**

**కుందుర్పి, ఆగస్టు 30 జనసముద్రం న్యూస్:**

మండల కేంద్రమైన కుందిర్పిలో పిల్ల గుండ్లు కాలనీలో అతి పురాతన ఘన చరిత్ర కలిగిన రాత్రి గుండ్లపై వెలసిన దేవత మూర్తి విగ్రహాలు, అతి పురాతన శిల్ప కళా ఖండాలు, శిలా శాసనాలును గ్రామవాసి మారప్ప అనే వ్యక్తి వీటిని జెసిబి యంత్రం సహాయంతో ధ్వంసం చేసిన సంఘటన గురువారం చోటు చేసుకోగా శుక్రవారం గ్రామస్తులు విలేకరులు తెలిపారు. ఈ క్రమంలోనే ఇతను అధికార పార్టీ చెందిన వాడిని అనే భావనతో నన్ను ఎవరు ఎమి చేస్తారని అడిగే వారు ఎవరు లేరన్న ధీమా భావనతో తన ఇంటి ఎదుట అడ్డంగా ఉన్నాయని కుప్పగా ఉన్న పిల్ల గుండ్లను భావించి, ఎట్టగలకు తన ఇంటి నిర్మాణం నిమిత్తం పిల్ల గుండ్లను నుంచి ధ్వంసం చేసినవి రాతిని గ్రామ చివర పడి వేయడం పట్ల కొంతమంది గ్రామస్తులు మేధావులు ఆందోళన చెందుతున్నారు. తద్వారా వీటి ప్రక్కనే ఉన్న పిల్ల గుండ్లను కూలడానికి సిద్ధంగా ఉన్నాయని ఆ గ్రామస్తులు పేర్కొన్నారు. క్రీస్తు శకం పూర్వం 599 -527లో మహావీరుడిని జైనుల మతస్థాపకుడుక కాకుండా తీర్థంకుల్లో సుదీర్ఘ చరిత్రలో ఒక ముఖ్యమైన వ్యక్తిగా భావిస్తున్నారు. జైన మతం 24వ చివరి తీర్థంకరుడు వర్తమాన మహావీరుడు దిగంబరుడిగా శాసనాలపై ఇక్కడ వెలిసడం, మరిన్ని విగ్రహాల వెలచడం విశేషంగా చెప్పుకోవచ్చు. జైనుల కాలంలో అహింసా సత్యం



వంటి విలువల పైన జైన మతం ఆధారపడి జీవించినట్టు చరిత్ర ద్వారా తెలుస్తుంది. ఏది ఏమైనా ఆనాటి రాజుల కాలంలో నిర్మించిన కోట బురుజులు ధ్వంసం , శాసనాలు, విగ్రహాలను ,పూర్వ చరిత్రను పెకలిస్తున్న ఇలాంటి వారి పైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు....

## శిధిలావస్థకు చేరుకున్న కొక్కి రాపల్లి రక్షణ గోడ, త్వరితగతిన చర్యలు చేపట్టాలని డిమాండ్ : జిల్లా సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి

**జనసముద్రం న్యూస్**
**జిల్లా ఇంచార్జి తేది ఆగస్టు 30**

అల్లూరి సీతారామరాజు జిల్లా, జి మాడగుల మండలం, పాలమామిడి పంచాయతీ, కొకిరాపల్లి ఘాట్రోడ్డు రక్షణ గోడ శిధిలావస్థకు చేరుకుంటుంది. కొక్కి రాపల్లి ఘాట్ రోడ్డు ప్రధాన రహదారి కావడమే కాకుండా... కొయ్యూరు, జీకే వీధి, చింతపల్లి మండలాల ప్రజలు పాడేరు జిల్లా కేంద్రానికి రావాలంటే, ఇదే రహదారిపై ప్రయాణం చేయాల్సి ఉంటుందని సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి అన్నారు. నిరంతరం రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులుఇదేరహదారిపై ప్రయాణం చేస్తున్నప్పటికీ స్పదించడం లేదని స్పష్టంగా చేశారు.



ఘాట్రోడ్డురక్షణ గోడ శిధిలావస్థకు చేరుకుంటున్నా:. ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు మౌనంగా వహించడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. ఈ వీడియో చూసైనా... అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సిగ్గు తెచ్చుకోవాలని అన్నారు. రక్షణ గోడ కూలిపోయి భవిష్యత్తులో ప్రమాదం జరుగుతుందని ప్రమాదం జరిగాక అధికారుల్లో, వివిధ రాజకీయ పార్టీల నాయకుల్లో, మేధావుల్లో, విద్యావంతుల్లోమానవత్వంపుట్టుకొస్తే ఫలితమేమిటని అన్నారు.

ఇప్పటికైనా జిల్లా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు స్పందించి, వెంటనే కొకిరాపల్లి రహదారి రక్షణ గోడకు రక్షణ కల్పిస్తూ... ప్రజల ప్రాణాలు కాపాడాలని ఈ సందర్భంగా అర్జున్ రెడ్డి డిమాండ్ చేశారు.

## పురాతన శాసనాలు విగ్రహాల ధ్వంసం.

**-పట్టించుకునే వారు కరువు.**
**-అధికారులకు ఈ ఘటనపై సమాచారం చేరవేసిన స్పందన లేదు.**

**కుందుర్పి, ఆగస్టు 30, జనసముద్రం న్యూస్:**

మండల కేంద్రమైన కుందిర్పిలో పిల్ల గుండ్లు కాలనీలో అతి పురాతన ఘన చరిత్ర కలిగిన రాత్రి గుండ్లపై వెలసిన దేవత మూర్తి విగ్రహాలు, అతి పురాతన శిల్ప కళా ఖండాలు, శిలా శాసనాలును గ్రామవాసి మారప్ప అనే వ్యక్తి వీటిని జెసిబి యంత్రం సహాయంతో ధ్వంసం చేసిన సంఘటన గురువారం చోటు చేసుకోగా శుక్రవారం గ్రామస్తులు విలేకరులు తెలిపారు. ఈ ఘటన పైన అధికారులకు గ్రామస్తులు పలువురు పాత్రికేయులు సమాచారం చేరవేసిన పట్టించుకోలేదని తెలిపారు.

ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లారు.

ఈ క్రమంలోనే ఇతను నేను అధికార పార్టీ చెందిన వాడిని అనే భావనతో నన్ను ఎవరు ఎమి చేస్తారని అడిగే వారు ఎవరు లేరన్న ధీమా భావనతో తన ఇంటి ఎదుట అడ్డంగా ఉన్నాయని కుప్పగా ఉన్న పిల్ల గుండ్లను , ఎట్టకేలకు తన ఇంటి నిర్మాణం నిమిత్తం పిల్ల గుండ్లను ధ్వంసం చేసినవి, రాతిని గ్రామ చివర పడి వేయడం పట్ల కొంతమంది గ్రామస్తులు, మేధావులు ఆందోళన చెందుతున్నారు. తద్వారా వీటి ప్రక్కనే ఉన్న పిల్ల గుండ్లను కూలడానికి సిద్ధంగా ఉన్నాయని ఆ గ్రామస్తులు పేర్కొన్నారు.గ్రామ చరిత్రను కొంతమంది తవ్వేస్తున్నారని గ్రామస్తులు మదన పడుతున్నారు. క్రీస్తు శకం పూర్వం 599 -527లో మహావీరుడిని జైనుల మతస్థాపకుడు కాకుండా తీర్థంకుల్లో సుదీర్ఘ చరిత్రలో ఒక ముఖ్యమైన వ్యక్తిగా భావిస్తున్నారు. జైన మతం 24వ చివరి తీర్థంకరుడు వర్తమాన మహావీరుడు దిగంబరుడిగా శాసనాలపై ఇక్కడ వెలిసడం, మరిన్ని విగ్రహాల వెలసడం విశేషంగా చెప్పుకోవచ్చు. జైన మతం చరిత్ర ప్రకారం ఇది దేశంలో పుట్టిన అత్యంత పురాతనమైన మతాలలో ఒకటి. దీని మూలాలు కనీసం 2500 సంవత్సరాల క్రితం నాటివి సమాచారం తెలుస్తుంది. జైనుల కాలంలో అహింసా సత్యం వంటి విలువల పైన జైన మతం ఆధారపడి జీవించినట్టు చరిత్ర ద్వారా



తెలుస్తుంది. ప్రభుత్వ కొండ పరం పోకు స్థలాలను సైతం పలువురు స్థలం చదన కోసం తవ్వకాలు చేస్తున్నారని గ్రామస్తులు బహిరంగంగా హెూటల్లు, రచ్చకట్టల వద్ద చర్చించు కుంటున్నారు. వీటి పైన చర్యలు తీసుకొని నిలుపుదల చేయాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. ఈ విషయంలో పోలీసు అధికారుల దృష్టికి గ్రామస్తుల తీసుకెళ్లిన సమాచారం తెలిసింది. ఏది ఏమైనా ఆనాటి రాజుల కాలంలో నిర్మించిన కోట బురుజులు ధ్వంసం , శాసనాలు, విగ్రహాలను ,పూర్వ ప్రాచిన చరిత్రను పెకలిస్తున్న ఇలాంటి వారి పైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నారు..

## గంగమ్మ ఒడిని చేరిన నెహ్రూ నగర్ వినాయకుడు వినాయక పూజ లో పాల్గొన్న నిచ్చల నాగిరెడ్డి, మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 30,**

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూ నగర్ గ్రామస్తుల ఆహ్వానం మేరకు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తనయుడు నిచ్చల నాగిరెడ్డి, టిడిపి మండల నాయకుడుయనమల మదన్మోహన్ పాల్గొన్నారు
గ్రామస్తులు, వినాయక కమిటీ మెంబర్లు నిచ్చల నాగిరెడ్డికి బాణాసంచా పేలుస్తూ శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా ఆహ్వానించారు వినాయక పూజాకార్యక్రమంలోపాల్గొనిఅదనంతరం వినాయక భక్తులకు అన్నం వడ్డించడం కూడా జరిగినది
ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ యనమల మదన్మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి





సేపినాయక్, విష్ణువర్ధన్ రెడ్డి, వివేకానంద రెడ్డి, మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ్ ధనుంజయ, సోడి వెంకటేశ్వర్లు, రెడ్డి శేఖర్, కావాలి ఆంజనేయులు, సుంకర వెంకటరమణ, కట్టమీద ఆంజనేయులు, జానకిడు నాగ సాయి, గంట సుదర్శన్, ఉమాపతి, నాగార్జున, జానకిడు బాలు, కట్టమీద గణేష్, గ్రామస్తులు, వినాయక భక్తులు, మండిపల్లి అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## నెహ్రూ నగర్ వినాయక లడ్డు, చెరుకులు వేలంపాట 71000

**లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ ఆగస్టు 30**

లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం నెహ్రూనగర్ నందు వినాయక నికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం లడ్డు వేలంపాట పడగా జానకియుడు నాగ సాయి 55 వే లు పాడి దక్కించుకున్నాడు , పంచ టవల్ సుంకర వెంకటరమణ వెంకటరమణ 9300 వేలంపాట పాడి దక్కించుకున్నాడు
కట్టమీద శ్రీనివాసులు చెరుకులు 6700 మొత్తం వినాయక వేలం పాట 71000 చేరడం విశేషం వినాయక నిమజ్జనం కారణంగా ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి తనయుడు నిచ్చల నాగిరెడ్డి పాల్గొని భక్తులకు అన్నం వడ్డించడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం



పార్టీ ఇంచార్జ్ యనమల మదన్మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి సేఫినాయక్, మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ్ , సోడి వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్ రెడ్డి, ధన కుమార్ కావలి ఆంజనేయులు కట్టమీద ఆంజనేయులు సుంకర వెంకటరమణ జానా కీడు నాగసాయి, బాలు, గంటా సుదర్శన్, గణేష్, గంట నాగార్జున, ఉమాపతి, పొట్టి కాళ్ల వెంకటరమణ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు